మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ   ఎడిటర్ : నంద కిషోర్   సంపుటి : 08   సంచిక : 02   బుధవారం   28 - 05 - 2025   పేజీలు: 8   వెల: 4

## యోగా సాధన ద్వారా ఆరోగ్యం




3లో..



# కార్యకర్తలే మా అధినేతలు

# వారే మా ప్రాణం

మన గళం, కడప : తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే నిజమైన అధినేతలని, పార్టీకి ప్రాణశక్తితో పాటు ఆయుధం కూడా వారేనని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మంగళవారం కడపలో ప్రారంభమైన మహానాడు తొలిరోజు పార్టీ జెండాను ఆవిష్కరించి, ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం, పహల్గాం దుర్ఘటన మృతులకు, ఆపరేషన్ సిందూర్‌లో వీరమరణం పొందిన సైనికులకు, అలాగే పార్టీలో మరణించిన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈ మహానాడు చరిత్రలో నిలిచిపోతుందని, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తొలిసారిగా కడప గడ్డపై దీనిని నిర్వహించడం ఆనందంగా ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే తన మనసు ఉప్పొంగుతోందని, వారి త్యాగాలను ఎప్పటికీ వృథా కానివ్వమని, వారికి అన్ని విధాలా అండగా నిలబడి సంక్షేమం అందిస్తామని హామీ ఇచ్చారు.

**- కార్యకర్తల పోరాటమే అద్భుత విజయానికి కారణం**

2024 ఎన్నికల్లో పార్టీ సాధించిన అసాధారణ విజయం కార్యకర్తల పోరాట పటిమ, త్యాగాల వల్లే సాధ్యమైందని చంద్రబాబు అన్నారు. 93 శాతం స్ట్రైక్ రేట్‌తో, 57 శాతం ఓట్ల వాటాతో చరిత్ర సృష్టించామంటే దానికి పసుపు సైనికులే కారణమని కొనియాడారు. జనసేన, బీజేపీతో కలిసి పోటీ చేయడం కూడా ఈ భారీ విజయానికి దోహదపడిందని తెలిపారు. దశాబ్దాలుగా పార్టీ జెండాను మోస్తున్న కార్యకర్తల వల్లే తాము ఈ స్థాయిలో ఉన్నా మని, ఈ విషయాన్ని ప్రతి 2లో..

- కడపలో ప్రారంభమైన టీడీపీ మహానాడు, తొలిరోజు ప్రసంగించిన చంద్రబాబు
- కార్యకర్తల త్యాగాలను వృథా పోనివ్వమని, అండగా ఉంటామని భరోసా
- సంక్షేమం, అభివృద్ధిలో టీడీపీ ఎప్పుడూ ముందుంటుందని వెల్లడి
- రాబోయే ఎన్నికల్లో కడప జిల్లాలో అన్ని అసెంబ్లీ స్థానాలు గెలవాలని పిలుపు
- గత ప్రభుత్వ పాలనపై విమర్శలు, భవిష్యత్ ప్రణాళికల వెల్లడి




భారతీయ విద్యార్థులకు

# హెచ్చరిక

**అమెరికాలో అంతర్జాతీయ విద్యార్థులకు స్టూడెంట్ వీసా నిబంధనలపై ప్రభుత్వం హెచ్చరిక**

మన గళం డెస్క్ : అమెరికాలో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే భారతీయ విద్యార్థులతో పాటు ఇతర అంతర్జాతీయ విద్యార్థులకు అమెరికా ప్రభుత్వం కీలకమైన హెచ్చరిక జారీ చేసింది. స్టూడెంట్ వీసా నిబంధనలను కచ్చితంగా 2లో..

## అశాంతి సృష్టిస్తే మౌనంగా ఉండబోం



మన గళం, న్యూఢిల్లీ : దేశంలో ఉగ్రవాద దాడుల ద్వారా అశాంతి సృష్టించాలని చూస్తే సహించేది లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాకిస్థాన్‌ను హెచ్చరించారు. దేశ తొలి హోంమంత్రి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సూచనలను నాటి పాలకులు పెడచెవిన పెట్టడం వల్లే గత 76 ఏళ్లుగా 2లో..



అది నిరూపించు


## రాజీనామా చేస్తా..

**జగన్‌కు లోకేష్ సవాల్**

మన గళం, అమరావతి : మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మంత్రి నారా లోకేష్ సవాల్ విసిరారు. యూఆర్ఎస్ఏ కంపెనీకి ఎకరానికి 99 రూపాయలకు ఇచ్చామని నిరూపిస్తే తన మంత్రి పదవికి రాజీనామా చేస్తానంటూ ఛాలెంజ్ చేశారు. మంగళవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడుతూ.. టీసీఎస్‌కు 99 పైసలకు 2లో..

# జనసేన కీలక నిర్ణయం

**- థియేటర్ల వివాదంపై జనసేన కీలక ఆదేశాలు**



**రాజమండ్రి ఇన్‌ఛార్జ్ బాధ్యతల నుంచి అత్తి సత్యనారాయణను తొలగించింది**

మన గళం, అమరావతి : థియేటర్ల బంద్ వివాదం నేపథ్యంలో జనసేన పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. రాజమండ్రి ఇన్‌ఛార్జ్ బాధ్యతల నుంచి అత్తి సత్యనారాయణను తొలగించింది. థియేటర్ బంద్ వెనక సత్యనారాయణ ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో నిజానిజాలు తేలే వరకు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని అధిష్టానం ఆదేశించింది. జూన్ 1న సినిమా థియేటర్ల బంద్ వివాదం రోజు రోజుకు ముదురుతోంది. ఈ వ్యవహారంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జూన్ 12న పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు మూవీ రిలీజ్ నేపథ్యంలో కుట్ర పూరితంగానే ఈ వ్యవహారం నడుస్తోందని ఇప్పటికే నిర్ధారించారు. ఇందులో తమ పాత్ర లేదని నిర్మాతలు దిల్ రాజు, అల్లు అరవింద్ చెప్పినప్పటికీ ప్రభుత్వపరంగా పార్టీపరంగా జరిపిన విచారణలో కొంతమంది నేతల పేర్లు బయటకు వచ్చాయి. అందులో ప్రధానంగా జనసేన 2లో..

పాక్ ఆర్మీ పోస్టులపై

## విరుచుకుపడిన భారత్




మన గళం, న్యూఢిల్లీ : జమ్మూ: 'ఆపరేషన్ సిందూర్'లో భాగంగా పాకిస్థాన్ భూభాగంలోకి భారత బలగాలు చొచ్చుకెళ్లి ఉగ్రవాద శిబిరాలపై ఏవిధంగా విరుచుకుపడ్డాయో వివరించే కొత్త వీడియోను సరిహద్దు భద్రతా దళం విడుదల 2లో..

కుటుంబ సభ్యుల్లో

## ఆందోళన



మన గళం, గుడివాడ : మాజీ మంత్రి కొడాలి నానికి ఇటీవల సర్జరీ జరిగింది. ఈ నేపథ్యంలో ఎక్కువ మంది కలిస్తే.. ఆయనకు ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశముందని కొడాలి నాని కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. కొడాలి నాని కుటుంబ సభ్యుల విజ్ఞప్తిని దృష్టిలో ఉంచుకొని వైసీపీ శ్రేణులు, 2లో..



నిరుద్యోగులకు శుభవార్త

## తెలిపిన మంత్రి సీతక్క

మన గళం, హైదరాబాద్ : తెలంగాణలోని నిరుద్యోగులకు మంత్రి సీతక్క శుభవార్త తెలిపారు. ఉపాధి అవకాశల కల్పన కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా జూన్ 2న లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేయనున్నామని వెల్లడించారు. రూ. లక్ష లోపు యునిట్లకు మొదటి దశలో ప్రొసిడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించినట్లు 2లో..

జగన్ పారిశ్రామిక వేత్తలను

## అవమానించారు



మన గళం, కడప: గత వైసీపీ హయాంలో పారిశ్రామిక వేత్తలను ఘోరంగా అవమానించారని ఏపీ మంత్రి టీజీ భరత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత జగన్ ప్రభుత్వంలో టెక్స్‌టైల్స్ పాలసీ ఇచ్చి గైడ్ లైన్స్ ఎందకు ఇవ్వలేదని ప్రశ్నించారు. గైడ్‌లైన్స్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2లో..

ప్రజల జీవితం

## వికసిస్తుంది



2లో..

మన గళం, ఇంటర్నెట్ డెస్క్ : 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' ద్వారా రాష్ట్ర ప్రజల జీవనం తామర పూవులా

# భారతీయ విద్యార్థులకు అమెరికా ఎంబసీ హెచ్చరిక

మొదటిపేజీ తరువాయి పాటించాలని, లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేసింది. తరగతులకు సరిగా హాజరుకాకపోవడం, చదువుతున్న విద్యాసంస్థకు సమాచారం ఇవ్వకుండా కోర్సు నుంచి వైదొలగడం వంటి చర్యలకు పాల్పడితే విద్యార్థుల వీసాలను రద్దు చేస్తామని మంగళవారం హెచ్చరించింది. అంతేకాకుండా, అలాంటి విద్యార్థులు భవిష్యత్తులో అమెరికా వీసాలు పొందే అర్హతను కూడా కోల్పోయే ప్రమాదం ఉందని భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం పేర్కొంది. "మీరు చదువు మధ్యలో మానేసినా, తరగతులకు హాజరుకాకపోయినా, లేదా మీ విద్యాసంస్థకు తెలియజేయకుండా మీ స్టడీ ప్రోగ్రామ్ నుంచి నిష్క్రమించినా, మీ స్టూడెంట్ వీసా రద్దు చేయవచ్చు. భవిష్యత్తులో అమెరికా వీసాలకు మీరు అనర్హులు కావచ్చు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ఎల్లప్పుడూ మీ వీసా షరతులకు కట్టుబడి ఉండండి, మీ స్టూడెంట్ స్టేటస్‌ను కాపాడుకోండి" అని యూఎస్ ఎంబసీ తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేసింది. ఈ హెచ్చరికల నేపథ్యంలో, అసోసియేటెడ్ ప్రెస్ నివేదిక ప్రకారం, ఇటీవల 4,700 మందికి పైగా అంతర్జాతీయ విద్యార్థుల స్టడీ పర్మిట్లను ఎలాంటి ముందస్తు సమాచారం గానీ, సరైన వివరణ గానీ లేకుండా అమెరికా రద్దు చేసింది. అక్రమ వలసదారులు, విదేశీ జాతీయులపై కఠిన వైఖరిలో భాగంగానే ఈ చర్యలు ఉన్నట్లు అసోసియేటెడ్ ప్రెస్ పేర్కొంది.

# ప్రజల జీవితం తామరపువ్వులా వికసిస్తుంది

మొదటిపేజీ తరువాయి వికసిస్తుందని బీజేపీ సీనియర్ నేత తమిళిసై సౌందర్‌రాజన్ వ్యాఖ్యానించారు. తిరువొత్తియూర్‌లో ఇక్కడ జరిగిన 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' అనే అంశం సదస్సులో తమిళిసై మాట్లాడుతూ... ఒకే దేశం-ఒకే ఎన్నిక పేరుతో రాష్ట్ర ప్రభుత్వాలను బర్తరఫ్ చేస్తే ఏం చేయాలంటూ కొందరు స్వార్థపూరిత రాజకీయ నేతలు ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. తరచూ పిల్లలకు జన్మనిస్తుంటే తల్లి ఆరోగ్యం దెబ్బతింటుందని, అలాగే తరచూ ఎన్నికలు వస్తుంటే దేశం ఆర్థికంగా నష్టపోతుందన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక రాష్ట్రాభివృద్ధితో పాటు రాష్ట్ర ప్రజల జీవనం కూడా అభివృద్ధి చెందుతోందని, ఈ విధానానికి ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని తమిళిసై విజ్ఞప్తి చేశారు. తమిళిసై నేతృత్వం వహించిన ఈ సదస్సులో ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పాటు ఏపీ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, బీజేపీ తమిళనాడు అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్, జాతీయ కార్యదర్శులు అనిల్ ఆంటొనీ, అరవింద్ మేనన్,, తమిళనాడు-కర్నాటక కో ఇన్‌చార్జ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి, సీనియర్ నేతలు కేఎస్ రాధాకృష్ణన్, ఎం.చక్రవర్తి,



అర్జునమూర్తి, అమర్ ప్రసాద్ రెడ్డి తదితరులు కూడా పాల్గొన్నారు.

# కార్యకర్తలే మా అధినేతలు వారే మా ప్రాణం

మొదటిపేజీ తరువాయి నాయకుడూ గుర్తుంచుకోవాలని సూచించారు. "43 ఏళ్ల ప్రస్థానంలో దేశంలో ఏ పార్టీ ఎదుర్కోని సంక్షోభాలను మనం ఎదుర్కొన్నాం. పార్టీ పని అయిపోయిందన్న వారి పనే అయిపోయింది కానీ, టీడీపీ జెండా రెపరెపలాడుతూనే ఉంది," అని చంద్రబాబు ఉద్వేగంగా అన్నారు.

గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని, హత్యా రాజకీయాలు, కక్ష సాధింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. దీనిని ప్రశ్నించిన టీడీపీ నేతలు, కార్యకర్తలను వేధించారని, అయినా ఎవరూ జెండా దించలేదని గుర్తుచేశారు. "మన పసుపు సింహం చంద్రయ్య గొంతు కోస్తున్నా జై తెలుగుదేశం అంటూ ప్రాణాలు వదిలారు. అలాంటి ఎందరో కార్యకర్తల త్యాగాల వల్లే కూటమి అధికారంలోకి వచ్చింది. మీ త్యాగాలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను," అని చంద్రబాబు తెలిపారు.

**- పాలనలో టీడీపీనే ట్రెండ్ సెట్టర్**

సంక్షేమం, అభివృద్ధి, సంస్కరణలు, సుపరిపాలనలో తెలుగుదేశం పార్టీయే ట్రెండ్ సెట్టర్ అని చంద్రబాబు అన్నారు. పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు నుంచి మహిళలకు ఆస్తిహక్కు వరకు, రూ.2కే కిలో బియ్యం నుంచి పక్కా ఇళ్ల వరకు, రూ.30 పింఛన్ నుంచి నేటి రూ.4000 పింఛన్ వరకు అనేక కార్యక్రమాలకు టీడీపీనే శ్రీకారం చుట్టిందని వివరించారు. దీపం పథకం, డ్వాక్రా సంఘాల సాధికారత, ఐటీ ఉద్యోగాల కల్పన, బడుగు బలహీన వర్గాలకు రాజకీయ అధికారం కల్పించడం వంటివి టీడీపీ ఘనతలేనని పేర్కొన్నారు. "ఒక వర్గం, ఒక ప్రాంతం అని కాదు, ఏ అంశమైనా పసుపు జెండా పుట్టకముందు, పుట్టిన తర్వాత అని గీత గీసి చెప్పే పరిస్థితి ఉంది" అని ఆయన వ్యాఖ్యానించారు. 45 రోజుల్లోనే కోటి సభ్యత్వాలు నమోదు చేసి ఒక ప్రాంతీయ పార్టీగా రికార్డు సృష్టించామని గుర్తుచేశారు.

**- అవినీతిపై రాజీలేని పోరాటం, భవిష్యత్ ప్రణాళికలు**

తాను నిత్య విద్యార్థినని, ప్రతిరోజూ నేర్చుకుని ప్రజలకు సేవ చేస్తానని చంద్రబాబు తెలిపారు. అవినీతిపై టీడీపీ మొదటి నుంచీ రాజీలేని పోరాటం చేసిందని, ఉమ్మడి రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం నుంచి నిన్నటి విధ్వంస పాలన వరకు ఇది కొనసాగిందని అన్నారు. ఓబుళాపురం అక్రమ మైనింగ్‌పై తాము చేసిన ఉద్యమం ఫలితాలు నేడు కనిపిస్తున్నాయని చెప్పారు. గత ప్రభుత్వ అవినీతిపై విచారణకు ఆదేశాలిచ్చామని, దోచుకున్న సొమ్మును కక్కిస్తామని హెచ్చరించారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని చంద్రబాబు తెలిపారు.

# అశాంతి సృష్టిస్తే మౌనంగా ఉండబోం

మొదటిపేజీ తరువాయి దేశం ఉగ్రవాద సమస్యను ఎదుర్కొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజుల గుజరాత్ పర్యటనలో భాగంగా మంగళవారం నాడు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం నిర్వహించిన సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ సిందూర్' గురించి కూడా ప్రస్తావించారు. "ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ ఒక యుద్ధ తంత్రంగా మార్చుకుంది. దీనిని భారత్ సమర్థవంతంగా ఎదుర్కొంటోంది. పాకిస్థాన్‌లో ఉగ్రవాదుల అంత్యక్రియలకు ఆ దేశ ప్రభుత్వ అధికారులు హాజరై, ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించారు. వారి సైన్యం కూడా ఉగ్రవాదులకు సెల్యూట్ చేసింది. ఇది ఉగ్రవాదం కేవలం పరోక్ష యుద్ధం కాదని, పాకిస్థాన్ అనుసరిస్తున్న యుద్ధ వ్యూహమని స్పష్టం చేస్తోంది. దీనికి తగిన రీతిలోనే భారత్ స్పందిస్తుంది" అని మోదీ అన్నారు. తాము శాంతినే కోరుకుంటామని, ఇతరులు కూడా శాంతియుతంగా ఉండాలనే ఆకాంక్షిస్తామని, అయితే పరోక్ష యుద్ధంతో తమ సహనాన్ని పరీక్షిస్తే మాత్రం ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పారు. 1947 నాటి దేశ విభజనను ప్రస్తావిస్తూ, "1947లో దేశం రెండుగా చీలిన రోజే, కశ్మీర్‌లో తొలి ఉగ్రదాడి జరిగింది. సాయుధ ముఠాల సాయంతో పాకిస్థాన్ కశ్మీర్‌లోని కొంత భాగాన్ని ఆక్రమించుకుంది. ఆనాడు ఉగ్రవాదులను ఏరివేసి, ఆక్రమిత కశ్మీర్‌ను తిరిగి స్వాధీనం చేసుకోవాలని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ఇచ్చిన సలహాను పాటించి ఉంటే, దేశంలో ఈ ఉగ్రదాడుల పరంపర కొనసాగేది కాదు. కానీ అప్పటి ప్రభుత్వ పెద్దలు ఆ సూచనను పట్టించుకోలేదు" అని ప్రధాని విమర్శించారు. అప్పటి నుంచి పర్యాటకులు, యాత్రికులు, సామాన్య పౌరులే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయని, ఇటీవల పహల్గామ్‌లో జరిగిన ఘటనే దీనికి నిదర్శనమని అన్నారు.

# జనసేన కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి పార్టీకి చెందిన రాజమండ్రి నేత అత్తి సత్యనారాయణ పేరు వినిపిస్తోంది. థియేటర్ల బంద్‌కు సంబంధించి మంత్రి కందుల దుర్గేష్ విచారణకు ఆదేశించిన నేపథ్యంలో అధికారులు విచారణ చేపట్టగా.. ఈ వ్యవహారంలో సత్యనారాయణ పాత్ర ఉన్నట్లు నిర్ధారణకు వచ్చారు. అంతే కాకుండా థియేటర్ల బంద్ అంశం తూర్పుగోదావరి జిల్లాలోనే ప్రారంభమైందని, అక్కడి నుంచే తెలంగాణకు ఆపాదించారంటూ దిల్ రాజు కూడా చెప్పుకొచ్చారు. ఈ ప్రకటనతో వెంటనే అప్రమత్తమైన జనసేన అధిష్టానం దీనిపై విచారణ జరిపి సత్యనారాయణ ప్రమేయం ఉన్నట్లు తేల్చారు.

# కుటుంబ సభ్యుల్లో ఆందోళన

మొదటిపేజీ తరువాయి అభిమానులు దయ చేసి ఆయనను కలిసేందుకు హైదరాబాద్ రావద్దని వైసీపీ నేత దుక్కిపాటి శశిభూషణ్ పేర్కొన్నారు. ఇటీవల హైదరాబాద్‌లో సన్నిహిత మిత్రుడు కుమారుడి రిసెప్షన్‌కు కొడాలి నాని తప్పని పరిస్థితుల్లో పాల్గొనడం జరిగిందని ఆయన వివరణ ఇచ్చారు. డాక్టర్ల సూచనల మేరకు కోవిడ్ దృష్ట్యా.. సర్జరీ తరువాత కొడాలి నానికి ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉన్నందున దయ చేసి పార్టీ శ్రేణులు, అభిమానులు ఆయనను కలిసేందుకు హైదరాబాద్ రావద్దని కోరారు. మరో రెండు నెలల్లో కొడాలి నాని పార్టీ శ్రేణులతోపాటు అభిమానులకు అందుబాటులో ఉంటారని వైసీపీ నేత శశి భూషణ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# పాక్ ఆర్మీ పోస్టులపై విరుచుకుపడిన భారత్




చేసింది. మంగళవారంనాడిక్కడ జమ్మూ బీఎస్ఎఫ్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ వీడియోను అధికారులు విడుదల చేశారు. సాయుధ బలగాలు పాకిస్థాన్‌లోని 2.2 కిలోమీటర్ల లోపలకు చొచ్చుకుపోయి ఉగ్రవాద శిబిరాలపై విరుచుకుపడటం, అత్యంత శక్తివంతంగా ఈ దాడులు జరగడంతో పాకిస్థాన్ రేంజర్లు కకావికలై పరుగులు తీయడం ఈ వీడియోలో కనిపిస్తోంది. ఉగ్రవాద స్థావరాలను నేలమట్టం చేయడంతో పాటు సరిహద్దుల వెంబడి పాకిస్థాన్ ఆర్మీ పోస్టులను విధ్వంసం చేయడం కూడా వీడియోలో ఉంది.

పాకిస్థాన్ క్రాస్-బోర్డర్ షెల్లింగ్‌ను సమర్ధవంతంగా తాము తిప్పికొట్టినట్టు బీఎస్ఎస్ అధికారులు తెలిపారు. మే 9,10 తేదీల్లో కూడా ఎల్ఓసీ వెంబడి ఉగ్రస్థావరాలపై దాడులకు ప్లాన్ చేశామని జమ్మూ ఫ్రాంటియర్ బీఎస్ఎఫ్ ఐజీ శశాంక్ ఆనంద్ తెలిపారు. పాకిస్థాన్ క్రాస్ బోర్డర్ ఫైరింగ్ జరపడంతో ముందుగానే సన్నద్ధంగా ఉన్న తమ బలగాలు అనేక పాక్ పోస్టులపై విరుచుకుపడి భారీగా నష్టపరిచాయని, ఈ దాడుల్లో తమకెలాంటి నష్టం జరగలేదని చెప్పారు. ఆపరేషన్‌లో భాగంగా ఎల్ఓసీ సమీపంలోని లూనిలో లష్కరే తొయిబా ఉగ్రవాద శిబిరంపై మే 9-10వ తేదీల మధ్య రాత్రి పక్కా ప్లాన్‌తో దాడిచేశామని, ఈ ఉగ్రవాద శిబరం అంతర్జాతీయ సరిహద్దు నుంచి పాకిస్థాన్‌కు 3 కిలోమీటర్ల దూరంలో ఉందని వివరించారు.

# అది నిరూపించు రాజీనామా చేస్తా..

ఇచ్చామని.. టాప్ 100 ఐటీ కంపెనీల్లో ఎవరు వచ్చినా ఇలానే ఇస్తామని అన్నారు. జగన్ తీరు దొంగే దొంగ అన్నట్టు ఉందని వ్యాఖ్యలు చేశారు. జగన్ హయాంలో పరిశ్రమలను తరిమేశారని మండిపడ్డారు. లిక్కర్ కేసులో దర్యాప్తు పారదర్శకంగా సాగుతోందని మంత్రి అన్నారు. సీఎం పదవి పోయాక కూడా జగన్ అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు.

**- ఏ బాధ్యత ఇచ్చినా చేస్తా**

రాబోయే ఐదు దశాబ్దాలు పార్టీ భవిష్యత్ బాగుండాలని.. అందుకనే సంస్థాగత నిర్మాణంపై దృష్టి పెట్టామని అన్నారు. లోకేష్ పార్టీలో ఒక భాగమే అని... ఆయనే పార్టీ కాదని అన్నారు. పార్టీ ఏ బాధ్యత అప్పగించినా చేస్తానని.. పార్టీ కార్యకర్తలు ఏ పదవి అడిగినా ఇస్తామని అన్నారు. సీనియర్లు, జూనియర్లు కలిసి పని చేయాలని.. అప్పుడే పార్టీ ముందుకు వెళ్తుందని చెప్పుకొచ్చారు. కార్యకర్తల్లో కసి ఉందని... బాగా ఆక్టివ్‌గా ఉన్నారన్నారు. అధికారంలో ఉన్నామని.. అధికారంలోకి వచ్చాక అహం ఉండకూడదని అన్నారు. ఒక వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేస్తామని.. మండల స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఈ గ్రూప్ ఉంటుందని తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి భేటీ అవుతారన్నారు. ఇందులో కార్యకర్తల సాధక బాధలు తెలుసుకుంటారని చెప్పారు. పార్టీలో ఎప్పుడు చర్చ అనేది ఉండాలని.. అప్పుడే పార్టీ వైబ్రెంట్‌గా ఉంటుందని అన్నారు. గడిచిన 11 నెలల్లో అన్ని ప్రాంతాలకు ప్రాజెక్ట్‌లు వచ్చాయన్నారు. రాయలసీమలో రెన్యువల్ పవర్‌ను



తీసుకొచ్చామని తెలిపారు. పార్టీ కార్యకర్తలు అందరికి ఒకేసారి న్యాయం చేయలేమని.. కానీ పార్టీ కోసం పని చేసిన చాలా మందికి పదవులు ఇచ్చామన్నారు.

## నిరుద్యోగులకు శుభవార్త తెలిపిన మంత్రి సీతక్క

తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సం సందర్భంగా రేవంత్ ప్రభుత్వం ఎంపికైన లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందించనున్నట్లు ప్రకటించారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్రభుత్వం తమదని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఒక వైపు ప్రభుత్వ ఉద్యోగాలను కల్పిస్తూనే.. మరో వైపు స్వయం ఉపాది అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. మొదటి విడతలో రూ. లక్ష లోపు యునిట్లకు ప్రొసిడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించిందని, దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులంతా రాజీవ్ యువ వికాసాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. నిరుద్యోగుల పాలిట వరంగా రాజీవ్ యువ వికాసం నిలుస్తోందని, బడుగు బలహీన వర్గాలు, పేద యవత జీవితాల్లో రాజీవ్ యువ వికాసం వెలుగులు నింపనుందని వ్యాఖ్యానించారు.

## జగన్ పారిశ్రామిక వేత్తలను అవమానించారు

ఇచ్చామని అన్నారు. కడపలో జరుగుతున్న మహానాడులో మంత్రి టీజీ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి టీజీ భరత్ మాట్లాడారు. గత ప్రభుత్వ విధానాలతో పారిశ్రామిక వేత్తలు ఎంత బాధపడ్డారో అందరికీ తెలుసునని చెప్పారు. ఏపీలో పెట్టుబడులు పెట్టవద్దని ఫారెన్ కంపెనీలు ఏపీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాయని.. ఆ విధంగా గత వైసీపీ ప్రభుత్వ పాలన సాగిందని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్వాతంత్ర్యం వచ్చిందని కొందరు పారిశ్రామిక వేత్తలు తనతో చెప్పారని పేర్కొన్నారు మంత్రి టీజీ భరత్.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# లోకకళ్యాణానికి సింధూర అర్చన



మన గళం,కర్నూలు సి.క్యాంప్ : లోకకళ్యాణమే లక్ష్యంగా మంగళవారం సింధూర అర్చన జరిగింది. నగరంలోని స్థానిక గుత్తి పెట్రోల్ బంకు సమీపానున్న శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో అమావాస్యను పురస్కరించుకుని ఈ కార్యక్రమం జరిగింది. శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామి దివ్య ఆశీస్సులతో జరిగిన ఈ పూజల్లో భక్తులు ఆంజనేయస్వామి డాలర్ ను, సింధూరాన్ని స్వీకరించి, స్వామి కృపకు పాత్రులయ్యారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ఎమర్జెన్సీ మెడిసిన్ డే.



మన గళం,కర్నూలు వైద్యం : నగరంలోని స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మంగళవారం ఎమర్జెన్సీ మెడిసిన్ డే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఎమర్జెన్సీ మెడిసిన్ డే సందర్భంగా వైద్యులకు, వైద్య సిబ్బందికి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమర్జెన్సీ విభాగంలో అందిస్తున్న సేవలను కొనియాడారు, అనంతరం ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు ప్రతిరోజూ 24 గంటలు వారు అందిస్తున్న సేవలు అమూల్యమని ,ఎంతో మంది ప్రాణాలు కాపాడడంలో వారి పాత్ర ముఖ్యమన్నారు. అత్యవసర పరిస్థితులు వచ్చినప్పుడు, రోగులకు తక్షణ వైద్య సహాయం అందించడానికి వైద్యులు, వైద్య సిబ్బంది సిద్ధంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమానికి అనస్తీసియా ప్రొఫెసర్, డా.రామ్ శివ నాయక్, డా.సుధీర్, సర్జరీ ప్రొఫెసర్, డా.రామకృష్ణ నాయక్, ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్, డా.సుబ్రహ్మణ్యం, క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్, డా.ఫయాజ్, ,నర్సింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరికరాల కొనుగోలు పర్చేస్ కమిటీ సమావేశం.

మన గళం,కర్నూలు వైద్యం : నగరంలోని స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మంగళవారం వైద్య పరికరాల కొనుగోలు కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో తమ ఆధ్వర్యంలో పర్చేస్ కమిటీ లో పలు ముఖ్యమైన వైద్య పరికరాలు కొనుగోలుకు సంబంధించి కార్యాచరణ రూపొందించారన్నారు. అందులో భాగంగా ముఖ్యంగా కొనుగోలు చేసే వైద్య పరికరాలు

1. హారిజంటల్ ఆటో క్లియర్ 2. ఎయిర్ కంప్రెసర్ 3.ఏయంసిలో ఆక్సిజన్ పానెల్ 4.రెండు హీమోడయాలసిస్ మిషిన్లు కొనుగోలు చేయడానికి కమిటీ ఆమోదించినట్లు తెలిపారు. ఈ కమిటీలో 1.డాక్టర్ పి. హరి చరణ్, జనరల్ సర్జరీ ప్రొఫెసర్ ,2.డా.కె.శ్రీనివాసులు ఆర్థోపెడిక్ ప్రొఫెసర్, 3 డాక్టర్ పి..శ్రీనివాసులు,ఎండోక్రినాలజీ ప్రొఫెసర్ 4.డాక్టర్ జి..విశాల, అనస్థీషియా ప్రొఫెసర్, 5.డాక్టర్ ఎ. శ్రీ లక్ష్మి, గైనిక్ ఓబిజి)ప్రొఫెసర్, 6.డాక్టర్ ఎస్. లక్ష్మీ బాయి, మెడిసిన్ ప్రొఫెసర్,7.డాక్టర్ బి. వెంకటేశ్వరరావు సీఎస్ఆర్ఎంఓలు ఉంటారన్నారు. ఆసుపత్రికి వచ్చే పేషంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఈ పరికరాలు ఎంతగానో తోడ్పడతాయన్నారు.

# దేవాలయంలో ప్రత్యేక పూజలు



మన గళం,కర్నూలు సి.క్యాంప్ : నగరంలోని స్థానిక గుత్తి పెట్రోల్ బంకు సమీపంలోని శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి. జయ గురుదత్త శ్రీ గురుదత్త శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆశీర్వాదంతో లోక కళ్యాణార్థం, అమావాస్య సందర్భంగా నవగ్రహ, లక్ష్మీ గణపతి, మూల మంత్ర సహిత చండీహోమం విశేషంగా జరిగింది. ఇందులో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం అన్న ప్రసాద వితరణ జరిగింది.

# యోగా సాధన ద్వారా ఆరోగ్యం




– నగర పాలక సంస్థ కమిషనర్ రవీంద్రబాబు.

మన గళం,కర్నూలు నగరపాలక సంస్థ : యోగా సాధన ద్వారా ఆరోగ్యం లభిస్తుందని కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ రవీంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా కర్నూలు అవుట్ డోర్ స్టేడియం నుండి కొండారెడ్డి బురుజు వరకు నిర్వహించిన మాస్ ర్యాలీ నినగరపాలక సంస్థ కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ యోగా ను అందరికీ అందించాలి అనే బృహత్తరమైనటువంటి ఆశయముతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం మన రాష్ట్రంలో గౌరవ ప్రధానమంత్రి గారి సమక్షంలో విశాఖపట్నం సముద్ర తీర ప్రాంతంలో ఐదు లక్షల మందితో ఒకే సమయంలో ఒకే వేదికపై సాధన చేస్తూ ఒక ఈవెంట్ ఏర్పాటు చేస్తున్న శుభ సందర్భంలో దానికి రాష్ట్రంలో ఉన్న ప్రజలందరిని గ్రామాలు, పట్టణాలు, నగరాలు, కార్పొరేషన్లు అన్ని ప్రాంతాలలో ఉన్నటువంటి రెండు కోట్ల మంది రాష్ట్ర ప్రజల ను భాగస్వామ్యం చేస్తూ ఉన్నది. యోగ కార్యక్రమంలో భాగంగా ఒక నెల రోజులపాటు యోగ పై అవగాహన, అభ్యాస కార్యక్రమాలు చేయడానికి ప్రణాళిక ను కూడా ప్రకటించిందని, మే 21వ తేదీ కర్టన్ రైజర్ తో ఈవెంట్ ను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలతో పాటు కర్నూలు నగరంలో కూడా మే 21 తారీఖున ప్రజలందరిని భాగస్వామ్యం చేస్తూ ఈ కార్యక్రమాలను ప్రారంభించుకున్నామన్నారు. ఈ నెల రోజులలో ప్రతిరోజు ఏదో ఒక కార్యక్రమం ద్వారా యోగ పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈరోజు చిన్నారులను, పెద్దలను, వయోవృద్ధులను, ఉద్యోగులు, వ్యాపారస్తులు, తదితర అన్ని వర్గాల వారిని అందరిని భాగస్వాములు చేస్తూ ఒక మెగా ర్యాలీని కూడా నిర్వహించుకుంటున్నామన్నారు. జిల్లాలో యోగా గురువుల చేత మాస్టర్ ట్రైనర్స్ కి ట్రైనింగ్ కూడా ఇవ్వడం జరిగిందని, అన్ని మండలాలకి, మున్సిపల్ కార్పొరేషన్ లకి, మాస్టర్ ట్రైనర్స్ ను పంపించడం జరుగుతుంది, ఈరోజు నుండి ఐదు రోజులపాటు ఈ మాస్టర్ ట్రైనర్స్, ప్రణాళిక బద్ధంగా ఐదు రోజులపాటు ట్రైనర్స్ కు శిక్షణ కూడా ఇస్తున్నారని అన్నారు, ఈ ట్రైనర్స్ కు తర్ఫీదు ఇచ్చి వారి ద్వారా జూన్ రెండో తారీకు నుండి మరో ఐదు రోజులపాటు వారి వారి ప్రాంతాల్లో గ్రామా పంచాయితీ లలో, వార్డులలోని, ప్రజలకు శిక్షణ ఇవ్వడానికి అన్ని ఏర్పాట్లు కూడా ప్రభుత్వం చేసిందని అన్నారు. ప్రభుత్వం తలపెట్టినటువంటి మంచి కార్యక్రమం లో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. యోగా అన్నది చాలా ఉపయోగకరమైన కార్యక్రమం అన్నారు. ఇది భారతీయులు కనుగొన్నటువంటి ఒక గొప్ప నైపుణ్యమైనటువంటి విద్య దీన్ని ప్రపంచ ప్రజలందరికీ పరిచయం చేస్తూ 10 సంవత్సరాల ముందుగానే అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రజలందరికీ తెలియజేసేలా చేయడం జరిగింది. దానిలో భాగంగానే అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21వ తేదీన ప్రకటించడం జరిగిందన్నారు,2025 వ సంవత్సరం జూన్ 21వ తేదీన నిర్వహిస్తున్న సందర్భంగా ఈ యోగా ను ప్రతి ఒక్కరు నేర్చుకొని అభ్యాసం చేసుకుంటే వారికి ఆరోగ్యం బాగా ఉంటుంది ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోడీఎస్ఓ రాజా రఘువీర్, సెట్కూర్ సీఈవో డాక్టర్ వేణుగోపాల్, డిఎస్డిఓ భూపతి రావు, డి ఆర్డిఎ...పీడీ రమణారెడ్డి, రాష్ట్ర యోగా సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి, ఫిషరీస్ ఏడి రంగనాథ్ బాబు,ఇతర జిల్లా అధికారులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు రేషన్ సరుకులు సక్రమంగా అందేలా అన్ని దశల్లో పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

– తూకాల్లో తేడాలు ఉండకూడదు
– జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



మన గళం,కర్నూలు కలెక్టరేట్ : ప్రజలకు రేషన్ సరుకులు సక్రమంగా అందేలా అన్ని దశల్లో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సివిల్ సప్లైస్ అధికారులను ఆదేశించారు.. మంగళవారం స్థానిక చాణిక్యపురి కాలనీలో ఉన్న సివిల్ సప్లయిస్ మండల స్థాయి స్టాక్ పాయింట్ లను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎఫ్ పి షాప్ లకు సరఫరా చేసే రేషన్ సరుకుల నాణ్యతను పరిశీలించారు.. అంగన్వాడీలకు సరఫరా చేసే టేక్ హోమ్ రేషన్ కి సంబంధించిన కందిపప్పు, ఆయిల్ ప్యాకెట్ లను పరిశీలించారు. తూకాలు వేసే యంత్రాలను పరిశీలించారు. స్టాక్ పాయింట్స్ లో ఏ ఏ వస్తువులు ఎంత స్టాక్ ఉన్నాయని రిజిస్టర్ల ను పరిశీలించారు....తనిఖీలు ఎలా జరుగుతున్నాయి, నెలలో ఎన్ని సార్లు తనిఖీలు చేశారు అని కలెక్టర్ ఆన్లైన్ రిపోర్ట్ ద్వారా పరిశీలించారు..రెవెన్యూ, సివిల్ సప్లైస్ అధికారులు తప్పనిసరిగా తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.. తూకాల్లో తేడాలు ఉండకూడదని, ప్రజలకు సక్రమంగా రేషన్ సరుకులు అందేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా ఫిర్యాదులు రాకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. కార్యక్రమంలో సివిల్ సప్లిస్ డిఎమ్ నాగసుధ, డీఎస్ఓ రాజా రఘువీర్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ అసిస్టెంట్ మేనేజర్ పరిమళ తదితరులు పాల్గొన్నారు.

# భారత ప్రజాస్వామ్య సౌధానికి నిర్మాత జవహర్ లాల్ నెహ్రూ



– సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలాని భాష

మన గళం,కర్నూలు పాతబస్తీ : భారత ప్రజాస్వామ్య సౌదానికి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గారు నిర్మాత అని సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష గారు అభిప్రాయ పడ్డారు. మంగళవారం పండిట్ జవహర్లాల్ నెహ్రూ గారి 61వ వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటమునకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యకర్తల సమావేశంలో జిలాని భాష మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే పండిట్ జవహర్లాల్ నెహ్రూ గారిని భారత ప్రధానమంత్రిగా ఎన్నుకున్నారని పండిట్ జవహర్లాల్ నెహ్రూ గారు దేశానికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. నెహ్రూ మంచి పరిపాలనా దక్షుడని, ఆగర్భ శ్రీమంతుడయినా నిరాడంబరుడని స్వాతంత్ర్య ఉద్యమంలో జైలు జీవితం గడిపాడని నెహ్రూ గారు మంచి రచయితగా, పండితుడుగా, చరిత్రకారుడిగా భారతదేశ రాజకీయాల్లో శక్తివంతమైన నాయకుడిగా ఎదిగారని దేశానికి మొదటి ప్రధాని అయ్యాక దేశాన్ని అనేక సంక్షోభాల నుండి గట్టెక్కించాడని నెహ్రూ గారు భారత ప్రజాస్వామ్య సౌధానికి నిర్మాత అయ్యాడని ఎన్నో సాగునీటి ప్రాజెక్టులు, ప్రభుత్వ రంగ సంస్థలయిన రైల్వేలు, విశ్వ విద్యాలయాలు, కర్మాగారాలు, వైద్య శాలలు, బీమా సంస్థలు బ్యాంకులు మొదలగునవి స్థాపించాడని నేడు ప్రధాని మోడీగారు ప్రభుత్వరంగ సంస్థలను అంబానీ, ఆదానీలకు ప్రైవేట్ పరం చేయడం విడ్డూరంగా ఉందని ప్రజాస్వామిక విధానం ఐదేళ్ల ఎన్నికల విధానం వల్లనే మోడీ లాంటి సాధారణ వ్యక్తులు ప్రధాని కాగలిగారని జిలాని భాష అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యంలో నియంతల మెడలు వంచేది ఎన్నికల విధానమేనని ఈ ఎన్నికల విధానం లేకపోతే భారతదేశం కూడా మరో మయన్మార్ లా తయారై ఉండేదని సమసమాజ స్థాపనే పరిపాలన లక్ష్యం కావాలని నెహ్రూగారు ఆకాంక్షించారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఓబీసీ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, కాంగ్రెస్ నాయకులు పోతుల శేఖర్, ఎండ్లూరి లాజరస్, సయ్యద్ ఖాద్రి పాషా, సయ్యద్ నవీద్, బి సుబ్రహ్మణ్యం, అబ్దుల్ హై, డబ్ల్యూ సత్యరాజు, ,కిషోర్, ఆర్ ప్రతాప్,ఆశీర్వాదం, రాజేంద్రప్రసాద్, సిరాక్ భాష, జేమ్స్, నల్లన్న, రామాంజనేయులు,,కేశవ రెడ్డి, రంగస్వామి, జాన్ సదానందం, శేఖర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# శిశు గృహ  పిల్లలను సొంత పిల్లల్లా ప్రేమతో చూసుకోవాలి

**- పిల్లల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి**

**- శిశుగృహ చిన్నారులకు డైరీ మిల్క్ చాక్లెట్లు అందించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

మన గళం,కర్నూలు సి.క్యాంప్ : శిశు గృహ కేంద్రంలో ఉన్న పిల్లలను స్వంత పిల్లల్లా ప్రేమతో చూసుకోవాలని, కుటుంబ వాతావరణంలో పెంచాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు.. మంగళవారం స్థానిక సి క్యాంప్ లో ఉన్న శిశు గృహ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ శిశు గృహ లో  ఉన్న సదుపాయాలు, పరిసరాలను పరిశీలించారు...శిశు గృహ అంతా కలియ తిరిగారు..లివింగ్ రూమ్,ఫీడింగ్ రూమ్,వంట గది, టాయిలెట్ లు, కంప్యూటర్ గది, ఆఫీస్  రూమ్ అన్నీ పరిశీలించారు..శిశు గృహ లో ఉన్న పిల్లలతో వారికి  డైరీ మిల్క్ చాక్లెట్లు అందించారు. ప్రస్తుతం ఎంతమంది చిన్నారులు శిశు గృహ లో ఉన్నారు,  ప్రతి రోజు పిల్లలను  డాక్టర్ పరీక్షిస్తున్నారా? వారికి పాలు ,ఇతర సంరక్షణ ఎలా చేస్తున్నారని  కలెక్టర్ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు... శిశు కేంద్రం ప్రారంభం అయినప్పటినుండి ఎంతమంది పిల్లలు ఉన్నారు,  ఇప్పటివరకు ఎంతమందిని దత్తత ఇచ్చారు, పిల్లలను చూసుకోవడానికి రాత్రి సమయంలో ఎవరు ఉంటారు అని కలెక్టర్  శిశు కేంద్ర ఇంచార్జి మేనేజర్ ని అడిగి తెలుసుకున్నారు.. శిశు గృహ కేంద్రం ఇంచార్జి మేనేజర్ మెహతాజ్ బేగం స్పందిస్తూ శిశు గృహ కేంద్రం 2006 సంవత్సరంలో ప్రారంభం అయిందని,  2006 సంవత్సరం నుండి ఇప్పటివరకు 132 మందిని దత్తత ఇవ్వడం జరిగిందని, అందులో ఇతర దేశాలకు 17 మందిని దత్తత ఇవ్వడం జరిగిందన్నారు.... ఇప్పుడు ప్రస్తుతం ఇద్దరు అమ్మాయిలు,ఒక  అబ్బాయి ఉన్నారని తెలిపారు.. ఒక అమ్మాయి మాట్లాడడానికి ఇబ్బందిగా ఉందని అధికారులు తెలుపగా స్పీచ్ థెరపీ చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. డాక్టర్ వారానికి ఒక సారి వస్తారని, పిల్లలకు ఆరోగ్యం బాగోలేకుంటే క్రమం తప్పకుండా వస్తారని తెలిపారు. కలెక్టర్ శిశు గృహ కేంద్రంలోని లివింగ్ రూమ్ ను, కిచెన్ ను, బాత్రూమ్ లను పరిశీలిస్తూ శిశు గృహ సేవలు భేష్ గా ఉన్నాయని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు...  పిల్లల విషయంలో ఎలాంటి తప్పు జరగకుండా చూసుకోవాలని కలెక్టర్ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు..శిశు గృహ  పిల్లలను స్వంత పిల్లల్లా ప్రేమతో చూసుకోవాలని పిల్లల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు . శిశు గృహ కేంద్రంలో ప్రస్తుతం ఉన్న పిల్లలను దత్తత ఇవ్వడానికి ఆన్లైన్ పోర్టల్ లో వారి డేటా ను ఎంట్రీ చేశారా అని కలెక్టర్ సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు..  దత్తత ఇచ్చిన తరువాత పిల్లలు ఏ విధంగా ఉన్నారు అని  ఫాలో అప్ చేస్తున్నారా?? అని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు..  శిశు గృహ కేంద్రంలో డ్రైనేజ్ సమస్య, ఫ్లోరింగ్ బాగోలేదని,  భవనానికి పెయింటింగ్, భవన మరమ్మతులు చేయించాలని  అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు.. అందుకు సంబంధించిన ఎస్టిమేట్లు ఆర్ అండ్ బి ఎస్ఈ తో ఎస్టిమేట్ చేయించి పంపాలని కలెక్టర్



ఐసిడిఎస్ పిడి ను ఆదేశించారు.. ఇంతకి మించిన మెరుగైన భవనం ఏ, బి, సి క్యాంప్ క్వార్టర్ లలో ఉంటే చూడాలని, వాటిని కేటాయించే విధంగా కూడా చర్యలు తీసుకుంటామన్నారు. సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. కార్యక్రమంలో  ఐసిడిఎస్ పిడి నిర్మల, జిల్లా బాలల సంరక్షణ అధికారి శారద, శిశు గృహ కేంద్రం ఇంచార్జి మేనేజర్ మెహతాజ్ బేగం, తదితరులు పాల్గొన్నారు..

# నగర సుందరీకరణను పాడు చేస్తే కఠిన చర్యలు



**- నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**

మన గళం,కర్నూలు నగరపాలక సంస్థ : నగరంలో కూడళ్లపై, డివైడర్లపై, ప్రభుత్వ ఆస్తులపై పోస్టర్లు, బ్యానర్లు అతికించి నగర సుందరీకరణను పాడు చేస్తే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన కూడళ్లలపై, డివైడర్ల మధ్యలోని స్తంభాలపై, గోడలపై బ్యానర్లు, పోస్టర్లు అతికించడం వల్ల, లక్షలాది ప్రజాధనంతో చేపట్టిన సుందరీకరణను పాడు చేస్తున్నారని పేర్కొన్నారు. కావున రాజకీయ పార్టీలు, మతపరమైన సంస్థలు, ఇతర ప్రైవేటు సంస్థలు నగరపాలక సంస్థకు సహకరించాలని కోరారు. దీనిని ఎవరైనా అతిక్రమించి నగర సుందరీకరణకు ఆటంకం కలిగిస్తే, వారిపై మున్సిపల్ కౌన్సిల్ సి.ఆర్.నెం: 78 ప్రకారం జరిమానా విధించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. అదేవిధంగా అనుమతి లేకుండా ప్రైవేటు ఆస్థులపై పోస్టర్లు బ్యానర్లు అతికించినా చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు.

# నిత్య జీవితంలో యోగా భాగం కావాలి




**- నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు**

మన గళం,కర్నూలు నగరపాలక సంస్థ : యోగాతో ఎన్నో ప్రయోజనాలున్నాయని, నిత్య జీవితంలో యోగా ఒక భాగం కావాలని నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు అన్నారు. మంగళవారం ఆయన ఖానా ఖజానా వద్ద యోగ ఆసనాల ఉచిత శిక్షణలో పాల్గొని ఆసనాలు చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో యోగా ప్రధానమైనదన్నారు. జూన్ 21 వరకు జరిగే ప్రత్యేక కార్యక్రమాల్లో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బిర్లా కాంపౌండ్ లోని ఖానా ఖజానా వద్ద ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 7 వరకు యోగ ఆసనాల ఉచిత శిక్షణ జరుగుతుందని, దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ కోరారు.

# జపాన్  తో కాదు... చైనాతో పోటీ పడండి

**- జూన్ 2న రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు  విజయవంతం చేయాలి**

**- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ**




మన గళం,కర్నూలు సిటి : భారత దేశం ఆర్థికంగా జపాన్ దేశం కంటే ముందుందని మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత భారతదేశం ఆర్థికంగా అభివృద్ధి చెందిన ప్రపంచంలోని దేశాలతో పోల్చుకుంటే భారతదేశం జీడీపీ జపాన్ కంటే ముందుందని ఎన్డీఏ బాగస్వాములు లైన సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటి సీఎం పవన్ కళ్యాన్ లు పీఎం మోడీని పొగడ్తలతో ముంచెత్తుతున్నారని జపాన్ తో కాదు,ప్రపంచంలో రెండస్థానంలో ఉన్న చైనాతో పోటీ పడాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ విమర్శించారు. మంగళవారం సీఆర్ భవన్ లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పీ రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్యలతో కలసి ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జపాన్ జనాభా 12కోట్ల 30లక్షలు, భారతదేశ జనాభా 146 కోట్ల ఉందన్నారు. జపాన్ దేశ జీడీపీ 4.186 కాగా భారతదేశ జీడీపీ 4.187 ఉందని జనాభా ప్రకారం 134 కోట్ల జనాభా ఎక్కువగా ఉన్న మన జీడీపీకి వారి జీడీపీకి వ్యత్యాసం చాలా తక్కువగా ఉందన్నారు. అదే భారతదేశంలో 1947లో స్వాతంత్ర్యం వచ్చింది . చైనాకు 1948లో స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. 1987 వరకు ఇరుదేశాల సమానంగా ఉన్నా నేడు చైనా ప్రపంచంలోనే అమెరికా తరువాత రెండవ స్థానంలో 19.23 శాతం ఆర్థిక అభివృద్ధి సాధించిందన్నారు. చైనాతో పోటి పడకుండా జపాన్ తో పోటీ పడటం ఏమిటని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబునాయుడు కూడా మోడీ భజన చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. భారత దేశం ఏవిషయంలో అభివృద్ధి సాధించిందో చెప్పాలని ప్రశ్నించారు. 2014 మోడీ అధికారంలోకి వచ్చినపుడు భారత దేశం అప్పు రూ.84లక్ష కోట్లు గాకా ప్రస్తుతం రూ 284లక్షల కోట్లు కు పెరిగిందన్నారు.మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించారా, దేశంలో నిరుద్యోగం తగ్గించారా, విదేశాల్లో ఉన్న నల్లడబ్బులు తెచ్చారా అని ప్రశ్నించారు. పాకిస్తాన్ తో ఎందుకు యుద్ధం విరమించారో సమాదానం చెప్పాలన్నారు. అమెరికా అధ్యక్షులు ట్రంప్ చెపితే యుద్ధం విరమిస్తారా అని దేశ పరువు ప్రతిష్టలు దిగజార్చారన్నారు. గతంలో పాకిస్తాన్ తో యుద్ధం సమయం లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ, మన్మోహన్ సింగ్ అమెరికా మధ్య వర్తిత్వంను ఏ మాత్రం లెక్కచేయకుండా వ్యతి రేఖించార న్నారు. సీఎం చంద్రబాబు నాయుడు వైఖరి మార్చుకోవాలని ఈ విషయంపై డిబెట్ కు రావాలన్నారు. పవన్ కళ్యాన్ జమిలీ ఎన్నికలపై తమిళనాడులోని డీఎంకేతో మాట్లాడతానని చెప్పడం హాస్యాస్పదమన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అయినా నేటికి సూపర్ సిక్స్ అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. ఎన్నికలల్లో టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు మూడు సెంట్ల స్థలం, పట్టణ ప్రాంతాల్లో రెండుసెంట్ల స్థలం ఇవ్వాలని, ఇంటి నిర్మాణంకు 5లక్షలు ఇవ్వాలని, రైతులకు ఇస్తామన్న పెట్టుబడి కేంద్రంతోకలిపి  20వేల రూపాయలు వారి ఖాతాలో జమచేయాలని, గిట్టుబాటు ధరలు కల్పించాలని జూన్ 2వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టే  ఆందోళన కార్యక్రమాలు విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు కె జగన్నాధం, జీ చంద్రశేఖర్, నగర సహాయ కార్యదర్శులు సి మహేష్,డి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# ప్రజలకు రేషన్ సరుకులు సక్రమంగా అందేలా అన్ని దశల్లో పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

**- తూకాల్లో తేడాలు ఉండకూడదు**

**- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

మన గళం,కర్నూలు రూరల్ :  ప్రజలకు రేషన్ సరుకులు సక్రమంగా అందేలా అన్ని దశల్లో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సివిల్ సప్లైస్ అధికారులను ఆదేశించారు..మంగళవారం స్థానిక చాణిక్యపురి కాలనీలో ఉన్న సివిల్ సప్లయిస్ మండల స్థాయి స్టాక్ పాయింట్ లను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎఫ్ పి షాప్ లకు  సరఫరా చేసే రేషన్ సరుకుల నాణ్యతను  పరిశీలించారు..అంగన్వాడీలకు సరఫరా చేసే టేక్ హెూమ్ రేషన్ కి సంబంధించిన కందిపప్పు, ఆయిల్ ప్యాకెట్ లను పరిశీలించారు. తూకాలు వేసే యంత్రాలను పరిశీలించారు. స్టాక్ పాయింట్స్ లో ఏ ఏ వస్తువులు ఎంత స్టాక్ ఉన్నాయని రిజిస్టర్ల ను పరిశీలించారు....తనిఖీలు ఎలా జరుగుతున్నాయి, నెలలో ఎన్ని సార్లు  తనిఖీలు చేశారు  అని కలెక్టర్  ఆన్లైన్ రిపోర్ట్ ద్వారా పరిశీలించారు..రెవెన్యూ, సివిల్ సప్లైస్ అధికారులు తప్పనిసరిగా తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.. తూకాల్లో తేడాలు ఉండకూడదని, ప్రజలకు సక్రమంగా రేషన్ సరుకులు అందేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా ఫిర్యాదులు రాకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సివిల్ సప్లిస్ డిఎమ్ నాగసుధ, డీఎస్ఓ రాజా రఘువీర్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ అసిస్టెంట్ మేనేజర్ పరిమళ తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

నటపరిపాలనా సార్వభౌముడు
నందమూరి తారక రాముడు

తెలుగువారు "అన్నగారు" అని అభిమానంతో, ప్రేమతో, ముద్దుగా పిలుచుకునే నందమూరి తారక రామారావు, అటు సినీరంగంలో అటు రాజకీయ రంగంలో మకుట రహిత మహారాజుగా ఖ్యాతిని ఆర్జించారు. తెలుగు, తమిళం, హిందీ భాషలలో కలిపి దాదాపు 400 చిత్రాలలో తన నటనా చాతుర్యాన్ని ప్రదర్శించారు. నటనకే పరిమితం కాక, పలు చిత్రాలను నిర్మించి, మరి ఎన్నింటికో దర్శకత్వం బాధ్యతలు చేపట్టారు. సినీ కళామతల్లి సేవలతో పాటు, ప్రజా సేవ కూడా చేయాలని నిర్ణయించుకొని, రాజకీయ పార్టీని స్థాపించి కేవలం తొమ్మిది మాసాల్లోనే ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ ఏకచ్ఛత్రాధిపత్యానికి తెరదించి, హస్తానికి అధికారాన్ని గతం చేసి, తెలుగుదేశం పక్షాన హస్తగతం చేసుకున్నారు. మూడు విడతలు గా ఏడు సంవత్సరాల పాటు అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రిగా పని చేశారు. పట్టుదలకు, క్రమశిక్షణకు మారుపేరుగా తెలుగు భాషకు, తెలుగు జాతికి, దేశవ్యాప్త గుర్తింపు తెచ్చిన బహుముఖ ప్రజ్ఞాశాలి, అఖిలాంధ్ర అందాల నటుడు నందమూరి తారక రాముడు. నాలుగు దశాబ్దాల సినీ ప్రస్థానంలో, పదమూడేళ్ల రాజకీయ జీవితంలో చిరస్మరణీయునిగా వెలుగొందారు ఆయన. ఎన్టీఆర్, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు"గా ఖ్యాతిగాంచారు. శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, సుయోధనుడు రావణుని వంటి పౌరాణిక పాత్రల తో బాటు వైవిధ్య భరిత సాంఘిక, జానపద చిత్రాలలో విభిన్న పాత్రలను పోషించారు. సాటిలేని మేటిగా "చిత్రసీమ రారాజుగా భాసిల్లిన స్థితప్రజ్ఞులు రామారావు, 33 ఏళ్ల సినీ ప్రస్థానంలో, 13 చారిత్రక, 55 జానపద, 186 సాంఘిక, 44 పౌరాణిక చిత్రాలతో పాటు పలు తెలుగు, తమిళ చలన చిత్రాలలో విభిన్న పాత్రలకు జీవం పోశారు. 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించి, కేవలం తొమ్మిది మాసాల కాల వ్యవధి లోనే, అప్పటి వరకు అప్రతిహతంగా కొనసాగిన కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడించి, ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా పగ్గాలు చేత బుచ్చుకుని, ఎనిమి దేళ్ళు ముఖ్యమంత్రిగా, ప్రజల హృదయాలలో స్థిర స్థానం పొందారు. 1923 మే 27 న కృష్ణాజిల్లా పామూరు మండలం నిమ్మకూరులో లక్ష్మయ్య, వెంకట రామమ్మ దంపతులకు జన్మించి, తారక రాముని"గా నామాంకితులై, విజయవాడ మున్సిపల్ స్కూల్లో, తర్వాత ఎస్.ఆర్.ఆర్ కళాశాలలో చదివారు. "కవి సామ్రాట్" విశ్వనాథ సత్య నారాయణ తెలుగు భాష ఉపాధ్యాయునిగా రామారావుకు "ఆడ వేషం" వేసే అవకాశం కల్పిస్తే, మీసాలు తీయకనే నటించి, "మీసాల నాగమ్మ" పిలువ బడ్డారు. విద్యాభ్యాస సమయంలో ఆస్తి హరించుకు పోగా, కొద్ది రోజులు పాల వ్యాపారం, కిరాణా షాపు, ఒక ముద్రణాలయాన్ని నడిపారు. 1942 లో మేనరికంగా బసవ తారకంను వివాహ మాడారు. నాటి ప్రఖ్యాత నటులు "కొంగర జగ్గయ్య, రక్త కన్నీరు నాగభూషణం, కె.వి.ఎస్. ముక్కామల" లాంటి నటులతో "నేషనల్ ఆర్ట్ థియేటర్" నాటక సంస్థను స్థాపించారు. తర్వాత కాలంలో సదరు సంస్థ కొన్ని చిత్రాలు కూడా తీసింది. జయకృష్ణ, సాయికృష్ణ, హరికృష్ణ మోహన కృష్ణ, బాలకృష్ణ, రామకృష్ణ, జయశంకర్ కృష్ణ, కుమారులు కాగా, పురంధరేశ్వరి, భువనేశ్వరి, ఉమా మహేశ్వరి కూతుళ్ళు కలిగారు. 1947 లో పట్టభద్రులై మద్రాసు సర్వీస్ కమిషన్ పరీక్షలు రాసి 1100 మందికి, ఏడుగురిలో ఎంపికై సబ్ రిజిస్ట్రార్ ఉద్యోగం పొంది, తన కార్యక్షేత్రం సినీ రంగంగా ఎంచి, ఉద్యోగాన్ని వదిలారు. ప్రముఖ సినీ నిర్మాత బి.ఎ.సుబ్బారావు రామారావును మద్రాసు పిలిపించి, "పల్లెటూరి పిల్ల" చిత్రంలో కథానాయకుడి పాత్రను 116 రూపాయల పారితోషకం అందించారు. అయితే 1949 లో విడుదలైన "మన దేశం" ఎన్టీఆర్ కెమెరా ముందు నిలిచిన తొలి చిత్రం అయింది. తర్వాత దర్శకుడు యోగానంద్ కలిసి మద్రాసులో చిన్న గదికి మకాం మార్చారు. 1951లో నటించిన, నాటికీ నేటికీ తెలుగు ప్రజల హృదయాలలో నిలిచిన పాతాళభైరవి" చిత్రం. 10 కేంద్రాలలో శత దినోత్సవాలు జరుపుకుంది. 1956 లో 'మాయాబజార్' చిత్రానికి ఎన్టీఆర్ తీసుకున్న 7500 రూపాయల పారితోషికం నాడు అత్యధికం. తర్వాత భూకైలాస్" "వెంకటేశ్వర మహత్యం" భారీ విజయాలు సాధించగా, "శ్రీమద్విరాటపర్వం"లో ఐదు పాత్రలు పోషించి ఔరా అనిపించు కున్నారు.1952 నుండి ఎన్టీఆర్ పారితోషికం లక్షల్లోకి చేరింది. "లవకుశ", "సీతారామ కళ్యాణం", "దాన వీర శూర కర్ణ", "నర్తనశాల", "విశ్వామిత్ర" లాంటి చిత్ర రాజాలు, ఆయన నటనకు కలికి తురాయిలుగా నిలిచాయి. "న భూతో న భవిష్యతి" అనిపిం చాయి. "అడవి రాముడు" "యమగోల" బాక్సాఫీసు విజయా లు సాధించాయి. చిత్ర సీమలో రారాజుగా ఉన్న ఎన్టీఆర్ "ప్రజా సేవ" వైపు తమ దృష్టిని మరల్చా రు. 1978లో రాష్ట్ర కాంగ్రెస్ లో కుమ్ములాటలు, ఐదేళ్ల లో 4గురు సీఎంలు మారడం, ఢిల్లీలో అధిష్టాన నిర్ణయానుసారం, సీఎంలు ఎన్నుకోబడిన సాంప్రదా యం, కాంగ్రెసు ప్రతిష్టను దిగజార్చడం జరిగింది. ఈ క్రమంలోనే 1982 మార్చి 21న హైదరాబాద్ కు చేరి, మార్చి 29 సాయంత్రం, రాజకీయ పార్టీని స్థాపించ నున్నట్లు ప్రకటించి, "తెలుగు దేశం" అని పేరు ఖాయం చేశారు. తన "చేవ్రోలెట్" కారునే "చైతన్య రథం"గా మార్పించి, దానిపై నలు మూలలా ఆంధ్రదేశ మంతటా పర్యటించి, ప్రచారం చేశారు. ఆంధ్రుల ఆత్మగౌరవ నినాదంతో, ప్రజల మనోభావాలను ప్రభావితం చేసి "ఢిల్లీలో తాకట్టు పెట్టిన ఆత్మగౌరవ పునరుద్ధరణ" పార్టీ లక్ష్యమని చాటి, ఎన్నికల బరిలో దిగి సర్వం తానే అయి, ప్రజాకర్షణతో, ఉద్వేగ భరితంగా, ఉద్రేక పూరితంగా ప్రసంగాలతో ప్రజా మద్దతు పొందారు. 1983 జనవరి 7న ప్రకటిత శాసన సభ ఫలితాలలో, 199 స్థానాలను సునాయాసంగా గెలుచుకొని, 97 ఏళ్ల కాంగ్రెస్ పాలనకు బ్రేక్ వేయ గలిగారు. టిడిపి వ్యవస్థాపక నేతలలో ఒకరైన నాదెండ్ల భాస్కర్ రావు, 1986 ఆగస్టు 16న, నాటి దేశ ప్రధాని ఇందిర, ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ రాంలాల్ సహకారంతో, ఎన్టీఆర్ ను పదవీచ్యుతుని గావించి, అధికారం హస్తగతం చేసుకోగా, ప్రజాస్వామ్య పునరు ద్ధరణ ఉద్యమ ఫలితంగా, సెప్టెంబర్ 16న తెలుగుదేశం అధినేత ఎన్టీఆర్ తిరిగి ముఖ్య మంత్రి అయినారు. ఎన్టీఆర్ ఎందరో ప్రస్తుత ప్రజా ప్రతినిధులకు రాజకీయ జీవితా లను ప్రసాదించారు. విడి పోయిన తెలుగు రాష్ట్రాలకు సంబంధించి, ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి నారా బాబు నాయుడు, దివంగత ఎన్టీఆర్ మంత్రివర్గంలో పని చేసిన వారే కావడం విశేషం. 1985 జూన్ 1న శాసన మండలి రద్దు, హుస్సేన్ సాగర్ కట్టపై ప్రసిద్ధుల విగ్రహాల ఏర్పాట్లు, సినిమా థియేటర్లకు స్లాబ్ విధానం, 1989 లో మొత్తం మంత్రివర్గాన్ని ఏకపక్షంగా రద్దు పరచి, కొత్త మంత్రి మండలి ఏర్పాటు, నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు లో కీలక పాత్ర, రెండు రూపాయల కిలో బియ్యం పథకం, సంపూర్ణ మద్య నిషేధం, స్త్రీలకు ఆస్తిలో వాటా 1991 నంద్యాలలో గౌరవ సూచకంగా, నాటి ప్రధాన మంత్రి పీవీ నరసింహారావుకు పోటీ పెట్టక పోవడం, 1989... 1994 మధ్య ప్రతిపక్ష పార్టీ నేతగా వ్యవహరించడం, 1993లో లక్ష్మీపార్వతిని వివాహ మాడటం, ఆమె సహచర్యం, తారకరాముని రాజకీయ ప్రస్థానంలో, ముఖ్యాతి ముఖ్య అంశాలుగా మిగిలాయి. ముప్పైమూడేళ్ళ తెర జీవితం లోను, పదమూడేళ్ళ రాజకీయ నాయకుడిగా వెలిగిన చిరస్మరణీ యుడు ఎన్టీఆర్ 1996 జనవరి 18న 73 సంవత్సరాల వయసులో గుండెపోటుతో మరణించారు.

## గ్రామాల్లో పారిశుద్ధ్యం చర్యలు ముమ్మరంగా చేపట్టండి

- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోండి
- పిఆర్ వన్ యాప్ లో సరైన వివరాలు నమోదు చేయండి
- స్వచ్ఛంద-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టండి
- యోగాంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలి
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



మన గళం,నంద్యాల కలెక్టరేట్ : గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టి జిల్లాను పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్యం, ఐహెచ్చెచ్ఎల్, సోక్ పిట్స్, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్, చెత్త సంపద తయారీ కేంద్రాలు తదితర అంశాలపై డిఆర్ఈఓ, డిఈఈ, ఎఈ, డిప్యూటీ ఎంపిడిఓలు, ఈఓఆర్డీలు, ఎంఆర్సిలతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, ఇంచార్జి డిపిఓ శివారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, డ్వామా పిడి వెంకటసుబ్బయ్య, డిపిఆర్సి మంజులవాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఎక్కడపడితే చెత్తాచెదారం పేరుకుపోయిందని పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టి జిల్లాను పరిశుభ్రంగా ఉండేలా మనసు పెట్టి పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో 24 పర్యాటక కేంద్రాలున్నాయని వాటి పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదారం ఉండకుండా పరిశుభ్రత చర్యలు తప్పనిసరిగా ఉండేలా చూడాలన్నారు. ట్యాంకులపైన, ఖాళీ స్థలాల్లో చెత్త వేయకుండా ఎంపిడిఓలు, ఈఓఆర్డీలు ఒక చిన్న పిట్ ను తవ్వించి చెత్తంతా ఒకచోట చేర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి గ్రామాల్లో ట్యాంకులను పరిశుభ్రం చేసి తదుపరి పరిశుభ్రం చేయాల్సిన తేదీని కూడా ట్యాంకుపై వ్రాయాలని సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా ట్యాంకు క్లీనింగ్ రిజిస్టరు కూడా నిర్వహించి చుట్టుపక్కల ఉన్న ప్రజలచే సంతకాలు చేయించాలన్నారు. నీటిని ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయాలని జిల్లాలో 20 నుండి 120 కిఎల్ సామర్థ్యం ఉన్న ట్యాంకులు ఉన్నాయని, అవసరాన్ని బట్టి నీటిలో ఎంతమేరకు బ్లీచింగ్ పౌడర్ కలపాలన్నది కూడా అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో నీటి పరీక్ష కిట్లు తప్పనిసరిగా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. నీటి ప్రవాహం చుట్టూ చెత్తచెదారం ఉండకుండా చూడాలన్నారు. వర్షాకాలంలో డయేరియాను నివారించడానికి గాను ఇన్టెన్ క్లోరినేషన్ తప్పనిసరిగా అందించాలన్నారు. ఒక్కసారి విరోచనాలు అయినా కూడా దగ్గరలోని పిహెచ్సి/సిహెచ్సి చేర్పించి చికిత్స అందించాలన్నారు. వర్షాకాలం ఆరంభమైనందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముమ్మర చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో వ్యక్తిగత మరుగుదొడ్లు 1971 మంజూరు చేసామని అందులో ఇంకా 930 పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఈఓఆర్డీలు, ఎంఆర్సిలను కలెక్టర్ ఆదేశించారు. సోక్ పిట్స్ కు సంబంధించి పెండింగ్ ఉన్న నిర్మాణాలను పూర్తి చేయాలని చాగలమర్రి, మిడ్తూరు మండలాల్లో ఎక్కువగా అనుమతలు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ కు సంబంధించి కొత్తగా బిసి వసతి గృహాలకు 27, సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు 28, ఇతర పర్యాటక ప్రాంతాల్లో 8 మంజూరు చేయడం జరిగిందని వాటిని నాణ్యతతో నిర్మించాలన్నారు. వ్యక్తిగత సోక్ పిట్స్ కు సంబంధించి 5,777 కేటాయించడం జరిగిందని అందులో 2,223 నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని పెండింగ్ ఉన్న వాటిని కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. వాటర్ క్వాలిటీ రిజెక్టేడ్ రికార్డ్స్ కు సంబంధించి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, ఎంఎల్హెచ్పి లాగిన్ లో వచ్చిన వివరాలను సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు పూర్తి చేసేలా చూడాలన్నారు. అదే విధంగా ఈఓఆర్డీలు ఒక గ్రామాన్ని తనిఖీ చేసి మరుసటి సమావేశం నాటికి పిఆర్ వన్ యాప్ లో వివరాలను నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంటింటి చెత్త సేకరణపై మార్చి, ఏప్రిల్ మాసంలో సిఎం కార్యాలయం నుండి వచ్చిన నివేదిక ఆధారంగా కొత్తపల్లి, బనగానపల్లె, ప్యాపిలి, మిడ్తూరు తక్కువ శాతం సేకరిస్తున్నాయని మరుసటి సమావేశం నాటికి పురోగతి లేకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ ఈఓఆర్డీలను హెచ్చరించారు. క్లాప్ మిత్రాలు తెస్తున్న తడి, పొడి చెత్త వివరాలను సక్రమంగా నమోదు చేయాలన్నారు. చెత్త సంపద తయారీ కేంద్రాలకు సంబంధించి ఇప్పటి వరకు 68 స్థలాలు గుర్తించాలని సదరు విషయాన్ని తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లాలన్నారు. పత్రికల్లో వచ్చే ప్రతికూల అంశాలపై అధికారులు సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారం చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్రకు సంబంధించి జిల్లాలో ఇప్పటివరకు ప్రతి నెల నిర్వహించిన కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు సేకరించి ప్రతి సచివాలయం, మండల కార్యాలయాలలో గోడకు థీమ్ ల ప్రకారం ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని ఈఓఆర్డీలను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా జూన్ నెలలో నీరు-మీరు అనే కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ శాఖ ఆధ్వర్యంలో పల్లె పుష్కరిణి అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అందుకు స్థానికంగా ఉన్న ట్యాంకులను పరిశుభ్రం చేయడంతో పాటు చెరువుగట్లను బలోపేతం చేసి పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలన్నారు. యోగాంధ్రాకు సంబంధించి జూన్ 16వ తేదీన ప్రభుత్వ ఉద్యోగులు అందరూ కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలన్నారు. అందుకు అవసరమైన శిక్షణను ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఉద్యోగులందరూ తప్పనిసరిగా యోగాంధ్ర యాప్ లో రిజిస్టర్ కావాలని కలెక్టర్ ఈఓఆర్డీలను ఆదేశించారు. అనంతరం పిఆర్ వన్ యాప్ ను ఓపెన్ చేసి అందులో ఈఓఆర్డీలు నమోదు చేయాల్సిన అంశాలపై కలెక్టర్ పరిశీలించారు.

## వివాహ వేడుక కు హాజరైన పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి



మన గళం,ఓర్వకల్లు : మంగళవారం పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు మండలంబీ పాలకొలను గ్రామంలో వైఎస్ఆర్సీపీ కర్నూలు జిల్లా యాక్టివిటీ సెక్రటరీ రమేష్ ఆహ్వానం మేరకు అజయ్,జ్యోతిల వివాహ వేడుకకు వైకాపా నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓర్వకల్లు మండల నాయకులు,పాలకొలను గ్రామ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ సమర్థవంతంగా అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా

మన గళం,కర్నూలు కలెక్టరేట్ : జిల్లాలో గిరిజనుల అభివృద్ధికి ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలో ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ అమలుపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 500 లేదా అంతకంటే ఎక్కువ జనాభా కలిగిన, కనీసం 50% గిరిజన నివాసితులు కలిగిన జిల్లాల్లోని గ్రామాలలో ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.. ఈ పథకం కింద ఎంపిక చేసిన గ్రామాల్లో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, సామాజిక-ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం జరుగుతుందని తెలిపారు. కర్నూలు జిల్లా లో 07 గ్రామాలను ఈ పథకం కింద ఎంపిక చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. మంత్రాలయం మండలం లోని పరమాన్ దొడ్డి, నెరణికి, హొళగుంద మండలం లోని హొళగుంద,కోగిలతోట, మద్దికెర మండలం లోని పెరవలి, మద్దికెర (తూర్పు), హంపా గ్రామాల్లో ఈ పథకం అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ గ్రామాల్లో పక్కా గృహాలు, రోడ్లు, జల జీవన మిషన్ ద్వారా నీటి సరఫరా, మొబైల్ మెడికల్ యూనిట్లు, ఆయుష్మాన్ కార్డులు, అంగన్వాడీ సెంటర్ల ఏర్పాటు,,ఎల్పిజీ కనెక్షన్లు, వ్యవసాయ.విద్యుదీకరణ, హాస్టళ్ల ఏర్పాటు, ఆయుష్ శాఖ ద్వారా పోషణ వాటికలు, నైపుణ్య అభివృద్ధి, నూతన వ్యవసాయ విధానాలకు ప్రోత్సాహం, పశు సంవర్ధక కార్యక్రమాలు, మత్స్య సంపద అభివృద్ధి, ఇంటర్నెట్ సేవలు తదితర అభివృద్ధి పథకాలను అమలు చేయాలని కలెక్టర్ ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. జూన్ 15 నుంచి ఈ పథకాన్ని అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని, 17 శాఖల ద్వారా ఈ అభివృద్ధి కార్యక్రమాలు అన్నీ పూర్తి స్థాయిలో అమలు కావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఈ గ్రామాలలో జరిగే అభివృద్ధి పనులపై క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి తులసిదేవి జెడ్పి సీఈవో నాసారరెడ్డి హౌసింగ్ పీడీ చిరంజీవి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి డిఇఓ శామ్యూల్ పాల్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ ఈ మహేశ్వర రెడ్డి, డ్వా మా పీడీ వెంకటరమణయ్య, ఎల్ డి ఎం రామచంద్రరావు, డిఎంహెచ్వో శాంతి కళ, ఐ సి డి ఎస్ పి డి నిర్మల, డిఎస్ ఓ రఘువీర్, డిఎం సివిల్ సప్లైస్ నాగసుధ తదితరులు పాల్గొన్నారు.

# శభాష్...ప్రణవి



- విద్యార్థిని..ప్రణవి..ప్రతిభావంతురాలే
- అన్ స్పోకెన్ ఫీలింగ్ పుస్తక..రచయిత

(మన గళం,నంద్యాల కలెక్టరేట్) : ప్రస్తుత ఆధునిక యుగంలో సెల్ ఫోన్లు,ఛాటింగ్ ల మాయలో పడకుండా..విద్యార్థి దశలోనే..ఓ..విద్యార్థిని..ఏకంగా ఓ పుస్తకాన్నే రాసింది. ఈ నేపథ్యంలో ఆ విద్యార్థిని ప్రతిభను పలువురు వేనోళ్లా కొనియాడుతుండడం గమనార్హం. నందికోట్కూరు పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కె.రాంభూపాల్,కొత్తపల్లి మండల డిప్యూటీ తహశీల్దార్ కే.అరుణ దంపతుల కూతురు కే.ప్రణవి ప్రస్తుతం డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతోంది. తానో వైపు విద్యార్జనలో అందరిలోనూ ముందుంటూనే, సెల్ ఫోన్లు, ఇతరత్రా వ్యాపకాల్లో కాలాన్ని వేస్ట్ చేయకుండా..తాను అన్ స్పోకెన్ ఫీలింగ్ అనే పుస్తకాన్ని తాను రాసింది. ఈ నేపథ్యంలో నంద్యాల జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ రెడ్డి ప్రణవి రాసిన పుస్తకాన్ని స్వయానా తన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థిని ప్రణవిని ఆయన అభినందించారు. కాలేజీలో చదివే వయస్సులోనే పుస్తకం రాయాలనే ఆలోచన రావడం, అంతటి తెలివి,తేటలు ప్రణవికుండడంతో మరిన్ని ఉన్నత విద్యలను అభ్యసించి, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.

# హుండీల లెక్కింపు



మనగళం శ్రీశైలం : ఈ రోజు (27.05.2025) న జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 3,74,99,234/-నగదు రాబడిగా లభించింది. కాగా ఆలయ హుండీల రాబడిని భక్తులు గత 28 రోజులలో (29.04.2025 నుండి 26.05.2025 వరకు) సమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలో 120 గ్రాముల 100 మిల్లీగ్రాముల బంగారు, 4 కేజీల 260 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 377 యుఎస్ఏ డాలర్లు, 25 సింగపూర్ డాలర్లు, 10 కెనడా డాలర్స్, 15- ఆస్ట్రేలియా డాలర్లు, 200 యుకే పౌండ్స్, 30-ఈరోస్, 21%-% కువైట్ దినార్, 1000- వియత్నాం డాంగ్స్, 44- మలేషియా రింగిట్స్, 1000- జపాన్ ఎన్స్, 10- మాల్దీవుల రుఫియాస్ మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి ఆర్.రమణమ్మ, పలు విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.





# పవన్ కళ్యాణ్ సినిమా విడుదల పై ఎగ్జిబిటర్స్ నిర్ణయం ఉపసంహరించుకోవాలి


-లేదంటే ఫ్యాన్స్ సత్తా చూపిస్తాం

- తాలుకా మెగా పవర్ స్టార్ ఫ్యామిలీ ఫ్యాన్స్ సమితి అధ్యక్షుడు బి సి నాగరాజు.

మన గళం,ఎమ్మిగనూరు : మంగళవారం ఎమ్మిగనూరు తాలుకా "మెగా పవర్ స్టార్ ఫ్యామిలీ ఫ్యాన్స్ సమితి" అధ్యక్షుడు,తాలుకా జనసేన పార్టీ నాయకులు బి సి నాగరాజు పాత్రికేయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో తమ ఆరాధ్య దైవం, జనసేనాధినేత, డిప్యూటీ సీఎం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమాలు విడుదలకు సంబంధించి సినిమా థియేటర్స్ ను మూసివేయాలని సినిమా సంస్థ ఎగ్జిబిటర్స్ తీసుకున్న నిర్ణయం సమంజసమైనది కాదని పేర్కొన్నారు. ఇలా విడుదలకు ముందు వీరు తీసుకున్న ఈ నిర్ణయం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని పేర్కొన్నారు, ముఖ్యంగా ఈ రోజు చిత్ర పరిశ్రమ జీవం పోసుకుంటుందంటే దాని వెనక మెగా పవర్ స్టార్ ఫ్యామిలీ కృషి ఎంతో ఉందని తెలిపారు. కావున ఇకనైనా పవన్ కళ్యాణ్ సినిమా విడుదల విషయంలో ఎగ్జిబిటర్స్ తీసుకున్న థియేటర్స్ బంద్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని లేదంటే ఫ్యాన్స్ మరియు జనసైనికుల సత్తా చూపిస్తాం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మెగా పవర్ స్టార్ ఫ్యామిలీ ఫ్యాన్స్ పాల్గొన్నారు.




# జూన్ 3 నుంచి 5 వరకు 11వ బ్రిక్స్ పార్లమెంటరీ ఫోరం





- లోక్‌సభ స్పీకర్ నేతృత్వంలో హాజరు కానున్న భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందం
- బ్రెజిల్ లో జరుగనున్న చర్చల్లో పాల్గొననున్న నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి

(మన గళం న్యూస్ నెట్ వర్క్) : జూన్ 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు బ్రెజిల్ లో 11వ బ్రిక్స్ పార్లమెంటరీ ఫోరం జరుగనుంది. లోక్ సభ స్పీకర్ నేతృత్వంలో జరుగనున్న ఈ కార్యక్రమానికి భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందం హాజరు కానుంది. లోక్‌సభ స్పీకర్‌తో పాటు, ఆ ప్రతినిధి బృందంలో రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్,లోక్‌సభ నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, లోక్‌సభ ఎంపీ విజయ్ బాఘెల్, లోక్‌సభ ఎంపీ వివేక్ ఠాకూర్,తదితరులు పాల్గొననున్నారు. ఈ సమావేశంలో జరిగే చర్చల్లో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భాగస్వాములు కానున్నారు.

# శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం





మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (27.05.2025) ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు, పెరుగు, తేనె, నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి..

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## నందీశ్వరస్వామికి విశేషపూజ



మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (27.05.2025) ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి (శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించనున్నది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహా గణపతి పూజను జరిపించబడుతుంది. తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.

## బయలు వీర భద్ర స్వామికి ప్రదోషకాల అభిషేకం





మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (27.05.2025) సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది. ప్రతీ మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి. బయలువీరభద్రస్వామివారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్రస్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు, ఎడమవైపు భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి. ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయం, బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.

## ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉన్న నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు

- పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను తెలుసుకున్న గొప్ప నాయకుడు నారా లోకేష్
- ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతాం
- కడప మహానాడులో పేర్కొన్న మంత్రి టి.జి భరత్



మన గళం,కడప : సీఎం చంద్రబాబు నాయుడు లాంటి నాయకత్వం ఉండటం మన అదృష్టమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కడపలో జరిగిన మహానాడు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. టీజీ భరత్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అంటే ఒక పెద్ద బ్రాండ్. దేశ విదేశాల్లో ఆయన గురించి ఎంతో మంది గొప్పగా చెప్పుకుంటారు. అలాంటి వ్యక్తి సీఎంగా ఉండటం ఏపీ ప్రజలకు గొప్ప వరం. ఇక మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేసేటప్పుడు వారం తర్వాత పాదయాత్ర ఉండదు అన్నారు.. కానీ పట్టుదలతో దాదాపు 3 వేల కి.మీ. పైగా ఆయన పాదయాత్ర చేశారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ఎంతో నేర్చుకున్నారు. వారి కష్టాలు తెలుసుకొని వాటి పరిష్కారానికి ఇప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. గత ప్రభుత్వ విధానాల వల్ల పారిశ్రామిక వేత్తలు ఎంత బాధపడ్డారో అందరికీ తెలుసు. నేడు టీడీపీ ప్రభుత్వం వచ్చాక స్వాతంత్ర్యం వచ్చిందని పారిశ్రామికవేత్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రూ.9.40 లక్షల కోట్ల పెట్టుబడులు ఈ ఏడాదిలో మనం సాధించాం. రానున్న నాలుగేళ్లలో భారీగా పెట్టుబడులు తీసుకొస్తాం. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వారికి అన్నివిధాలా ప్రోత్సహించి త్వరగా అనుమతులు మంజూరు చేసేందుకు కృషి చేస్తున్నాం. ఎన్నికల్లో మాటిచ్చిన విధంగా ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతామని మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు.

## ఆస్తి,ఇంటి పన్నులు పెంపు రద్దు చేయాలని - జీవో కాఫీ దగ్ధం చేసి సిపిఎం




మన గళం డోన్ ఎన్నికలకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలపై ఎటువంటి భారాలు మోపమని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలపై అనునిత్యం చార్జీలు,పన్నులు పెంచుతూ మోయలేని భారాలు మోపుతున్నారని ఇది చాలదన్నట్లు మున్సిపాలిటీ కార్పొరేషన్ పట్టణ కేంద్రాలలో నివసిస్తున్న పేద ప్రజలపై అదనపు భారం వేసేందుకు 20 శాతం ఆస్తి,ఇంటిపై పన్నులు పెంచుతూ జీవో విడుదల చేయడం చాలా దుర్మార్గమని సిపిఎం పట్టణ కార్యదర్శి నక్కీ శ్రీకాంత్, సిపిఎం నాయకులు శివరాం, భాస్కర్ రెడ్డి, చిన్న రహిమాన్, రామాంజ నేయులు, నాగమద్దయ్య ఆరోపించారు. మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పట్టణ ప్రాంతాలోని ప్రజలపై గుడిబండ మోపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి,ఇంటి పన్నులు పెంచుతూ విడుదల చేసిన జీవో కాపీని దగ్ధం చేసి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఇంటి కొలతలు తక్కువగా ఉన్నాయని చెప్పి, ఇంటింటికి కొలతలు తీసి, 20 శాతం పన్నును అదనంగా పెంచి వసూలు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల నుంచి ఈ విధంగా ఆస్తి పన్ను పెంచడం ద్వారా రూ.460 కోట్లు అదనంగా వసూలు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. పేద,మధ్యతరగతి ప్రజలపైఅదనపు భారం పడుతుందని చెప్పారు. మున్సిపాలిటీల్లో, కార్పొరేషన్లలో పెంచిన ఆస్తి పన్నును సమీక్షించి, ఆస్తిపన్ను భారం లేకుండా చూస్తామని గత ఎన్నికల సమయంలో, చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారని చెప్పారు. అంతేకాకుండా వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆస్తి విలువ పన్ను విధానాన్ని, అలాగే పెంచిన 15 శాతం పన్నును రద్దు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 15 శాతం పెంపును రద్దు చేయలేదు సరి కదా, కొత్తగా 20 శాతం పెంచడానికి ప్రయత్నించడం దుర్మార్గం అన్నారు.అస్తిపన్ను పెంపు వ్యవహారంపై ఇంటింటికి కొలతలు తీసేందుకు రీ సర్వే నిర్వహిస్తామని ప్రకటించారని తెలిపారు.రీ సర్వే కోసం సిబ్బంది ఇంటికి వస్తే ప్రతి ఒక్కరు అడ్డుకోవాలని పిలుపు ఇచ్చారు.పేదలు,మధ్యతరగతి ప్రజలపై మున్సిపాలిటీలలో గాని ఆస్తి పన్నును పెంచడం, లేదా తగ్గించడం కౌన్సిల్ ఆమోదంతో చేయాల్సి ఉంటుందన్నారు.కౌన్సిల్ తో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా, నియంత్రత్వంగా, రాజ్యాంగ విరుద్ధంగా ఆస్తి పన్నును పెంచడం సరికాదన్నారు. ఈ సర్వే పేరుతో ఇంటిని కొలిచేందుకు వచ్చేటువంటి సిబ్బందిని పట్టణంలోని ప్రజలను కలుపుకొని సిపిఎం పార్టీగా రీ సర్వేను అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు సుధాకర్, సురేంద్ర, రాంబాబు, మస్తాన్వలి, ప్రభాకర్, కొండన్న, దూదిపిర, రామచంద్రుడు, మనోహర్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## టైక్వాండో ఛాంపియన్ కర్నూల్



మన గళం,కర్నూలు స్పోర్ట్స్ : ఉమ్మడి కర్నూలు జిల్లా టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి టైక్వాండో పోటీలు మంగళవారంతో విజయవంతంగా ముగిశాయి ఈ పోటీలలో కర్నూలు జిల్లా క్రీడాకారులు అత్యధికంగా బంగారు రజిత కాంస్య పథకాలను సాధించి చాంపియన్షిప్ ను కర్నూల్ క్రీడాకారులు కైవసం చేసుకున్నారు ఈ బహుమతుల ప్రధాన కార్యక్రమానికి కర్నూలు జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ సీఈవో విజయ్ కుమార్ జిల్లా ఒలంపిక్స్ కార్యదర్శి శ్రీనివాసులు జిల్లా టైక్వాండో సంఘం ఇంచార్జ్ కార్యదర్శి సతీష్ కుమార్ నంద్యాల ఇంచార్జ్ అబ్దుల్ మాజీద్ పోటీల పర్యవేక్షకులు సాయిబాబా, నయాబ్ రసూల్ తదితరులు పాల్గొని విజేతలకు పథకాలను అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమం తప్పకుండా సాధన చేస్తే మంచి ఫలితాలను సాధిస్తారని పథకాలు దక్కటి క్రీడాకారులు నిరాశకు గురికాకుండా రానున్న క్రీడా పోటీల్లో పాల్గొని బంగారు పతకాలు సాధిస్తారని ఆకాంక్షించారు రెండవ స్థానంలో నిలిచిన నంద్యాల క్రీడాకారులకు అలాగే మూడో స్థానముగా నిలిచిన ఎమ్మిగనూరు క్రీడాకారులకు అతిథులు ట్రోఫీలు అందజేసి అభినందించారు ఈ కార్యక్రమంలో తైక్వాండో శిక్షకులు వీరేష్ బాబు శివన్న పరమేష్ ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 3 నుంచి 5 వరకు 11వ బ్రిక్స్ పార్లమెంటరీ ఫోరం



**- లోక్‌సభ స్పీకర్ నేతృత్వంలో హాజరు కానున్న భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందం**

**- బ్రెజిల్ లో జరుగనున్న చర్చల్లో పాల్గొననున్న నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి**

(మన గళం న్యూస్ నెట్ వర్క్) : జూన్ 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు బ్రెజిల్ లో 11వ బ్రిక్స్ పార్లమెంటరీ ఫోరం జరుగనుంది. లోక్ సభ స్పీకర్ నేతృత్వంలో జరుగనున్న ఈ కార్యక్రమానికి భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందం హాజరు కానుంది. లోక్‌సభ స్పీకర్‌తో పాటు, ఆ ప్రతినిధి బృందంలో రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్,లోక్‌సభ నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, లోక్‌సభ ఎంపీ విజయ్ బాఘెల్, లోక్‌సభ ఎంపీ వివేక్ ఠాకూర్,తదితరులు పాల్గొననున్నారు. ఈ సమావేశంలో జరిగే చర్చల్లో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భాగస్వాములు కానున్నారు.




## యోగాంధ్ర కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలి

**- జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య.**



మన గళం,కర్నూలు కలెక్టరేట్ : యోగాంధ్ర కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ కు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో యోగాంధ్ర- 2025,యోగ సాధన మరియు అవగాహన మాసోత్సవం సందర్భంగా యోగ కార్యక్రమాల ప్రచారం గురించి సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ తో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్యసమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ యోగ అవగాహన కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ కి సూచించారు. జూన్ 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించుకొనుటకు మన జిల్లాలో యోగ నిర్వహించుకుంటున్నామని, ఈ యోగా క్యాంపెయిన్ నెలరోజుల పాటు నిర్వహించుకోవడం జరుగుతుందని, దీని ముఖ్య ఉద్దేశం ఏమిటంటే యోగాపై ప్రజలకు అవగాహన కల్పించడం, సమాజంలో కొంతమంది మాత్రమే యోగ పై అవగాహన ఉందని, గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు కూడా అవగాహన కల్పించడం అవసరమన్నారు. యోగా అనేది రాష్ట్రవ్యాప్తంగా మారుమూల ప్రాంతాల గ్రామాల ప్రజలకు కూడా వ్యాప్తి చెందాలని, అందరూ యోగా ను నేర్చుకొని వారి జీవితంలో ఒక భాగం చేసుకోవడం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఇందు కొరకే యోగా గురువుల చేత దాదాపు 300 మంది మాస్టర్ ట్రైనర్స్ కు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. వీరు మండల స్థాయి లోని ట్రైనర్స్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, మన జిల్లాలో దాదాపుగా 6800 మందికి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని వీరు దాదాపు 10 లక్షల మంది జనరల్ పబ్లిక్ కి శిక్షణ ఇస్తారన్నారు, అంటే మన జిల్లాలో 10 లక్షల మంది యోగా నేర్చుకుని, యోగా చేసుకునే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ ద్వారా యోగ పై ప్రజలకు విస్తృత ప్రచారం భవించాలని జాయింట్ కలెక్టర్ అన్నారు.డాక్టర్ ఆంజనేయులు, డాక్టర్ కె వి ఆర్ ప్రసాద్, సైకాలజిస్ట్ జ్యోతిర్మయిలు కార్యక్రమానికి హాజరైన సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ కు యోగా గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి విజయ, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, మెప్మా పీడీ నాగ శివ లీల, జిల్లా రెసిడెన్షియల్స్ స్కూల్స్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీదేవి,సోషల్ మీడియా ఇన్ఫ్లుస్సర్స్ రాజు, రంగస్వామి, రామాంజనేయులు, ఎస్ హర్షిత, తదితరులు పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) కర్నూలు జిల్లా సమితి సమావేశం



మన గళం కోడుమూరు:భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో (సీపీఐ) కర్నూలు జిల్లా సమితి సమావేశం స్థానిక సీఆర్ భవన్ నందు జిల్లా కార్యవర్గ సభ్యులు జి.రంగన్న గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి,మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్.కె.రామకృష్ణ గారు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్.పి.రామచంద్రయ్య గారు,ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య గారు,సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప గారు,జిల్లా సమితి సమితి సభ్యులు పాల్గొన్నారు

## యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా సచివాలయం సిబ్బంది అందరికీ కూడా యోగా మీద శిక్షణ కార్యక్రమం

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో నేడు మండల పరిధిలో యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ హై స్కూల్ ఫర్ బాయ్స్ జివిఆర్ స్కూల్ నందు ఈరోజు ఉదయం 9 నుంచి 11 గంటల వరకు సచివాలయం సిబ్బంది అందరికీ కూడా యోగా కార్యక్రమాల మీద శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది శిక్షణ పొందినటువంటి సచివాలయం సిబ్బంది అందరూ కూడా ఈ రోజు నుండి 31 వ తారీకు వరకు శిక్షణ పొందుతారు శిక్షణ పొందిన పీమట జున్ మూడో తారీకు నుంచి ఆరో తారీకు వరకు వారి వారి గ్రామాల్లో యోగా ప్రాక్టీస్ కోసము నమోదు చేసుకున్నటువంటి ప్రజలందరికీ కూడా శిక్షణ ఇస్తారు కాబట్టి ప్రజలందరూ కూడా యోగా



కార్యక్రమంలో మనకు వచ్చే నెల జూన్ 21వ తారీఖున అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజు మన గౌరవ ప్రధానమంత్రి వారు విశాఖపట్నంలో యోగా కార్యక్రమాన్ని ప్రారంభోత్సవం చేస్తారు కావున ఆరోజు మన రాష్ట్రంలో ప్రతి గ్రామ సచివాలయంలో కూడా వందలాది మంది ప్రజలు యోగా కార్యక్రమంలో పాల్గొని వారు ఆరోగ్యాన్ని సంరక్షించుకునే దిశగా యోగ ప్రాక్టీస్ చేయాలని అవగాహన కల్పిస్తున్నటువంటి తరుణంలో సచివాలయం సిబ్బంది అందరూ కూడా భాగస్వాములు అవుతున్నారు ప్రజలందరూ కూడా సచివాలయం దగ్గర రిజిస్ట్రేషన్ చేసుకోవాలి లేదా సచివాలయం సిబ్బంది ఇంటింటికి వచ్చి రిజిస్ట్రేషన్ చేస్తారు కాబట్టి ప్రజలందరూ కూడా ఈ యొక్క యోగ కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేయించుకొని పాల్గొనవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాము అదేవిధంగా ఈరోజు మన మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయం నుండి కోట్ల సర్కిల్ వరకు ర్యాలీగా సచివాలయ సిబ్బంది అందరూ కూడా ర్యాలీగా వచ్చి ప్రజలందరికీ కూడా అవగాహన కల్పించి యోగ చేసుకుంటే ఆరోగ్యము బాగుంటుందనేటువంటి కాన్సెప్ట్ లో ర్యాలీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు





Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310